మేకకొమ్ములు

అంగర సూర్యారావు

అబ్బుల్ని అతి గారాబంతో పెంచింది తల్లి. వాడికి తనవూరు, తన మేనమామ వూరు తప్ప ప్రపంచం తెలియదు. పుట్టి పెరిగిన తర్వాత వాడు చూసిన లోకం అంతా అదే; వాడికి ఈ చిన్న ప్రపంచంలో ప్రాణప్రదమైనవి రెండే; ఒకటి తల్లి; రెండోది మేక;— ఆ మేక వాడి జీవితంలో ప్రవేశించి రెండేళ్ళయ్యింది. తల్లితో కలిసి మేనమామ ఇంటికి వెళ్ళినప్పుడు యీ మేక అతనికి దొరికింది. అప్పటికి అది నెలరోజుల పిల్ల. వాడు వచ్చింది మొదలు వెళ్ళేవరకూ ఆ మేకపిల్లతోనే ఆడుకోడం చూసి మేనమామ వాడికి ఆ మేకపిల్లను ఇచ్చేశాడు. "తోలుకుపోరా అబ్బులూ" అన్నాడు.

ఆరోజు వాడి ఆనందానికి అవధులు లేవు ఆ వేళనుంచీ మేకపిల్ల వాడి జీవితంలో చోటుచేసుకొంది ఉదయం దానికి ఆకులూ, పచ్చగడ్డి వేసి - దాని వొళ్ళు నిమిరి-పనిలోకి వెళ్ళేవాడు. అది మేత తినడం మానేసి-వాడికేసే చూస్తూ అరిచేది 'నన్ను వదిలిపెట్టి వెళ్ళిపోతున్నావా?' అని జాలిగా అడుగుతున్నట్టు వుండేది ఆ అరుపు.

సూర్యాస్తమయం తర్వాత దడికి వున్న తలుపు తొలగించుకొని లోపలకు వస్తున్న అబ్బుల్ని చూడగానే "అమ్మా! అన్నయ్య వచ్చేశాడు." అని సంతోషంతో చెబుతున్నట్టు వుండేది దాని అరుపు. అబ్బులు సరాసరి దాని దగ్గరకు వెళ్ళి కూర్చుని వొళ్ళు నిమిరేవరకూ అది అరుస్తూనే వుండేది.

స్వల్పకాలంలోనే మేకభాష అబ్బులికి వచ్చేసింది. అది ఒక రకంగా అరిస్తే మంచినీళ్ళు కావాలని అర్థం; మరో రకంగా అరిస్తే మేత కావాలని పిలుపు; ముందు కాళ్ళు పైకెత్తి అరిస్తే "ఆడుకోడానికి టైమయ్యింది నన్ను రాటనుంచి విప్పు!" అని భావం.

దానికి వయసుతోపాటు కొమ్ములు కూడా పెరుగుతున్నాయి - ఆ కొమ్ములకు దెబ్బతగలకుండా అబ్బుల్ని పొడుస్తూ-

అతనితో ఆటలాడుతూ వుండేది. వాళ్ళమ్మ తిట్టి భోజనానికి పిలిచేవరకూ వాడు మేకతో ఆడుతూనే వుండేవాడు.

పాపమ్మకు ఇరవైయేళ్ళ ప్రాయం లోనే భర్త పోయాడు. భర్త పోయేసరికి అబ్బులు వయసు రెండేళ్ళు. ఆమె తన ఆశలన్నీ కొడుకుమీదే పెట్టుకొంది తోటి ఆడవాళ్ళతో పొలాలలోకి వెళ్ళి కూలిపనులు చేసుకుంటూ కొడుకును పెంచుతోంది. వాడికి ఆరేళ్ళ ప్రాయం వచ్చినప్పటినుంచీ వాణ్ణి కూడా తనతోనే పనికి తీసుకుపోయేది. ఊడుపులకు, కలుపుతీతకు, కోతలకు - పదహారేళ్ళ ప్రాయం వచ్చేవరకూ వాణ్ణి తనతోనే తీసుకుపోతూ వుండేది.

వయసొచ్చిన కుర్రాణ్ణి ఆడాళ్ళమధ్య తిప్పడం మంచిది కాదని నలుగురూ నచ్చచెప్పిన తర్వాత పాపమ్మ కొడుకును సాటి మగవాళ్ళతో పొలం పనులకు పంప డానికి వొప్పుకుంది - పదహారేళ్ళ వరకూ తల్లి కొంగేపట్టుకు తిరిగాడు. అందుకే వాడికి ప్రపంచజ్ఞానం తక్కువయ్యింది. వాడు పుట్టి పెరిగిన వూరు గురించి కూడా వాడికి తెలియదు. వాడిమీద పరులకన్ను పడకుండా వాణ్ణి జాగ్రత్తగా పెంచింది.

వాణ్ణి పదిమంది మగాళ్ళతోనూ పని లోకి పంపేముందు వాడికి కొన్ని జాగ ర్తలు చెప్పింది. ఎప్పుడూ ఎలాంటి పరిస్థితిలోనూ ఆ వూరి కామందు పట్టాభి గారి పనిలోకి వెళ్ళొద్దని చెప్పింది. వాళ్ళింటి దరిదాపులకు కూడా పోవద్దని చెప్పింది.

తల్లి చెప్పినట్టే అబ్బులు నడుచు కుంటున్నాడు. ఆ వూళ్ళోవున్న పొలా లలో సగానికిపైగా పట్టాభిగారివే అయినా వాళ్ళ పొలంలో కూలికిగాని, వాళ్ళింటి గదులలోకి ధాన్యం ఎత్తడానికి గాని అబ్బులు ఎప్పుడూ వెళ్ళలేదు.

కూలికి వెళ్ళే యువకులలో పట్టాభికి వ్యతిరేక వర్గం ఒకటి వున్నట్టు - వాళ్ళు ఏనాటి నుంచో ఆయన పనుల్ని బహిష్క రించినట్టు - కొన్నాళ్ళు పెరిగిన తర్వాత అబ్బులికి తెలిసింది.

అబ్బుల్ని తోటి రైతుకూలీలంతా అభిమానంతో చూసేవారు. వాడు మేక లాంటి వాడు అని వేళాకోళం చేసేవారు. వాడు వొళ్ళు వంచి కష్టపడి పనిచేస్తాడు. వాడికి ఎప్పుడూ ఎవరితోనూ ఏ తగువూ రాలేదు. ఎవరైనా తిట్టినా ఎదురుచెప్ప కుండా తల వొంచుకు వెళ్ళిపోయేవాడు. అందుకే అందరూ అతనిని అభిమానంతో చూసేవారు

మరి కొంతకాలం గడిచేసరికి వాడికో రహస్యం తెలిసింది. నడినెత్తిమీదికి సూర్యుడు వచ్చిన తర్వాత కూలీలంతా పొలంగట్టుమీద కూర్చుని - ముంతలు విప్పుకొని భోజనాలు చేస్తూ కబుర్లు చెప్పు కోడం రివాజు ఆ కబుర్లలో అనేక సంగతులు దొర్లుతూ వుండేవి. అబ్బులు మౌనంగా వింటూ వుండేవాడు. వాటిని



పట్టించుకొనేవాడు కాదు. ఇతరులకు చెప్పేవాడూ కాదు. —ఒకసారి కూలికి వెళ్ళినప్పుడు పెద్దయ్య తారసపడ్డాడు. అతనికి దాదాపు నలభై ఐదేళ్ళుంటాయి. అబ్బుల్ని చూసి అతను సంతోషించాడు. "నువ్వు రాజయ్య కొడుకువా? - అలాగ చెప్పు. పోలికలు కనపడతన్నాయిలే." అన్నాడు. అబ్బుల్ని చూడగానే పెద్దయ్యకి పదహారేళ్ళనాటి సంగతులు గుర్తుకు వచ్చాయి. "ఎవరికీ చెప్పకండిరోయ్! కొంపలు మునిగిపోతాయి." అంటూ ఆ ఆరుగురు కూలీలకూ ఆరహస్యం చెప్పేశాడు.

"రాజయ్య మంచి అందగాడు. ఇప్పుడు అబ్బులుగాడు ఎలాగున్నాడు? అలాగే కండలు మెలితిరిగి వుండేవాడు. అడికి అప్పుడు ముప్పయియేళ్ళన్నా వుండవు. అడూ కోటయ్యగాడూ పట్టాభిగారి కమతంలో చిన్నోళ్ళప్పుడ్నుంచీ పనులు చేసేవోరు. ఆ గుంటనక్క కోటయ్యగాడు యిప్పుడికీ పట్టాభిగారి కొలువులోనే వున్నాడు పట్టాభి చెల్లెలు రాజయ్య మీద మోజుపడింది. అళ్ళిద్దరికీ ఎలాగ కలిసిపోయిందో ఎవరికీ తెలియదు. కలిసిపోయింది. ఈ సంగతి కోటయ్యగాడు కనిపెట్టేశాడు దాన్తో పట్టాభిగారికి కబురందింది. కబురందిన మూడోనాడే గాదిపక్కని రాజయ్య చచ్చిపడివున్నాడు. అడికి యిషం పెట్టి సంపేశారని అందరికీ తెలుసును, కానీ గుండె ఆగి సచ్చిపోయాడన్నారు. మునసబు, కర్ణాలు యిద్దరూ అలాగే అన్నారు. అణ్ణిమా సేతులతోనే బుగ్గిసేసేశాం" అన్నాడు కళ్ళొత్తుకుంటూ

ఈ సంగతి వినగానే అబ్బులు పసి హృదయంలో అశాంతి మొలకెత్తింది. తన తల్లి తనను పట్టాభి పనిలోకి ఎందుకు వెళ్ళొద్దందో అతనికిప్పుడు తెలిసింది. అయినా తల్లిని ఏమీ అడగలేదు. అయ్యం

దేదో అయిపోయింది. ఇప్పుడేం చెయ్య గలం? అదంతా మరిచిపోయి తల్లి ఎలా బ్రతుకుతుందో-తనూ అలాగే బ్రతకడం మంచిది అనుకున్నాడు. ఆ సంగతి మరచి పోడానికి ప్రయత్నించాడు.

అది కుగ్రామం. వూరంతా అస్త వ్యస్తంగా - చెల్లాచెదురుగా-అక్కడొక పాక, ఇక్కడొక గుడిసె, అక్కడొక లోగిలి వుండి-ఆకారంలో అదొక పురికి వాడలాగ కనిపిస్తోంది వూరికి అవతల కొసని పట్టాభి మేడ వుంది. మేడ చుట్టూ ఎత్తయిన ప్రహరీగోడలు వున్నాయి. మేడ వెనక గదులు వున్నాయి. ముందు వున్న పెద్ద గేటులోంచి కారు సరాసరి లోపలికి రావడానికి వీలుంది. ముందు భాగంలో గారేజి వుంది. ఆ వూరికి జమీందారైనా, రాజైనా పట్టాభే -పట్టాభి తండ్రికి పరమ కరోడకుడని పేరు వుంది. వాళ్ళకు మొదట పదెకరాల పొలం మాత్రమే వుండేది తండ్రి జీవితకాలం లోనే ఆ పదిఎకరాల పొలం వంద ఎక రాలకు పెంచి ఆ ఆస్తి అంతా పదిలంగా కొడుక్కి యిచ్చి పరమపదించాడు. సంసార బాధలకు-అప్పులకు- వాటిమీద వడ్డీలకు తట్టుకోలేక ఆ వూరి చిన్న రైతులు కాలక్రమేణా వాళ్ళకువున్న కొద్దిపాటి భూముల్ని అమ్ముకున్నారు దాన్తో ఆ చిన్న రైతులంతా వ్యవసాయ కూలీలుగా మారిపోయారు. ఆ వూరికి అరుమైళ్ళ దూరంలో చిన్న పట్నం ఒకటి వుంది. తాలూకాకు కేంద్రం.. ఆ పట్నంలో వుండే కొందరు ధనవంతు లకు యీ పల్లెలో పొలాలు వున్నాయి వాళ్ళు యిక్కడికొచ్చి సాగు చెయ్యరు. కౌలుకు యిస్తూవుంటారు. ఆ పల్లెలో వున్న కుర్రకారంతా ఆ పొలాల్లో పని చెయ్యడానికే యిష్టపడతారు. దాన్తో పట్టాభికి పొరుగూరు నుంచి కూలీలను తెచ్చుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఈ వూరి కూలివెధవలకి బుద్ధి చెప్పాలను కున్నాడు పట్టాభి. తన దగ్గరవున్న గూండాలకు తోడు- తను ఎప్పుడు పిలిస్తే అప్పుడు పట్నం నుంచి వచ్చేలాగ కొందరు కిరాయి గూండాలను కుదుర్చు కున్నాడు ఏ మాత్రం చిన్న తగువు వచ్చినా గూండాలు రంగంలోకి దిగి దౌర్జన్యం చేస్తున్నారు. అవూరు యువకు లలో చాలామంది ఆ గూండాల చేతుల్లో దెబ్బలు తిన్నారు. కానీ యింతవరకూ వాళ్ళు ఎదురుతిరగలేదు.

ఆస్తి పట్టాభి చేతికి వచ్చిన పదేళ్ళ లోనే ఆ తాలూకా పట్నంలో ఒక మిల్లు కొన్నాడు. అక్కడే అన్ని సౌకర్యాల తోనూ ఒక మేడ కట్టించాడు. నెలలో కొన్ని రోజులు పట్నంలోనే కుటుంబంతో సహా మకాంవేస్తూ వుండేవాడు. రాజకీయ నాయకుల్ని, ఉన్నతాధికారుల్ని ఆహ్వా నించి వారికి విందులు, వినోదాలూ ఏర్పాటుచేసేవాడు.

అబ్బులు యింటికి పదిగజాల దూరం లోనే పట్టాభి పొలం వుంది. మూడు తరాల నుంచి - అంటే అబ్బులు, వాడి తండ్రి, తాత - ఆ తాటాకుల కొంపలోనే వుంటున్నారు ఆ యింటికి చేర్చి వున్న పొలం మాత్రం ఎన్నో చేతులు మారి యిప్పుడు పట్టాభి కమతంలో కలిసి పోయింది. ఏడాదికి నాలుగైదుసార్లు పట్టాభి ఆ పొలంలోకి వస్తూవుంటాడు. అతని ముఖం కనపడకుండా వుండడం కోసం పాపమ్మ తన యింటిచుట్టూ దడి కట్టించుకొంది ఆ విధంగా ఆ యింట్లో వున్నవాళ్ళు పొలంలో వున్నవాళ్ళకు, పొలంలో వున్నవాళ్ళు యింట్లో వున్న వాళ్ళకు కనిపించకుండా కట్టుదిట్టం చేసింది.

రోజులు గడుస్తున్నకొద్దీ పట్టాభికి, వూళ్ళోవున్న రైతుకూలీలకూ మధ్య ఉద్రేకాలు పెరుగుతున్నాయి వాళ్ళ దూడలు వీళ్ళ పొలంలోకి వచ్చాయనో, వాళ్ళ పిల్లలు వీళ్ళ చెట్లకాయలు కోసేశారనో నిత్యం తగువులు జరుగుతూ వుండేవి. ఆ పేదరైతుల దూడల్ని బందెలదొడ్డికి తోలేస్తూ - వాళ్ళ పిల్లల్ని చిదగ్గొడుతూ నానా భీభత్సం చేస్తున్నారు. ఇంత కల్లోలం చెలరేగుతున్నా పట్టాభి మాత్రం ఎప్పుడూ జనంమధ్యకు రాలేదు అతని అనుచరులే అన్ని పనులూ చక్కబెడుతున్నారు పట్టాభి మనుషులు ఎన్ని ఘోరాలుచేస్తున్నా ఆ వూరి పేదరైతులు పెదవులు విప్పలేదు. కొడుకుల్ని కదల నివ్వలేదు. తిరుగుబాటు ప్రోత్సహించ లేదు. బలవంతుడితో వైరం వద్దని-అది ప్రమాదం అని - దేవుడి మీద భారంవేసి వూరుకోమని - ఆవేశపడుతున్న యువకులకు పిరికిమందు నూరిపోస్తున్నారు.

అబ్బులు మాత్రం అవేవీ పట్టించుకో లేదు. వాడికి తన మేక, తన తల్లి, తన యిల్లు తప్ప - మిగిలిన లోకంతో ఏ విధమైన ప్రమేయం పెట్టుకోలేదు. వాడు అలవాటుపడిన - గానుగెద్దులాంటి నిత్యజీవిత గమనానికి అంతరాయం రానిచ్చేవాడు కాదు

ఇలా వుండగా-వాడు ఎన్నడూ అను కోని సంఘటన ఒకటి జరిగింది. ఎప్పటి లాగే ఆరోజు సాయంత్రం ఆరు గంట లకు పొలంనుంచి తిరిగివచ్చేసరికి వాడికి మేక కనిపించలేదు లోపలికి వెళ్ళిచూస్తే తల్లీ కనిపించలేదు వాడి మనసు ఏదో కీడు శంకిస్తోంది మేకను కట్టే రాటదగ్గర చతికిలపడ్డాడు అంతలో తల్లి లోపలికి వచ్చింది వస్తూనే "మేక నెవరో తోలుకు పోయార్రా అబ్బులూ" అంది ఆ మాట వినగానే వాడికి నవ నాడులూ కృంగిపోయాయి

పాపమ్మ పనిలోంచి తిరిగివచ్చేసరికి తడిక తెరిచివుంది. లోపలికి వచ్చిచూస్తే మేక లేదు మేకను వెతుక్కుంటూ చుట్టుపట్ల యిళ్ళన్నీ తిరిగింది. అబ్బు లొచ్చే వేళయ్యింది; వాడేం కంగారు

పడతాడో అని తిరిగివచ్చేసరికి ఆమెకు అబ్బులు కళ్ళనీళ్ళతో కనిపించాడు. తల్లి చెప్పిన సంగతి వినగానే వాడు వూళ్ళోకి బయలుదేరాడు.

అబ్బులు వూరంతా తిరిగాడు. కని పించిన వాళ్ళనందర్నీ అడిగాడు అందరూ ఒకే ఒక సమాధానం చెప్పారు. మేకను ఎవరు తోలుకుపోయారో ఎవరికీ తెలి యదు వాళ్ళింటి చుట్టుపట్లవున్నవాళ్ళలో అడామగా అంతా పొలంపనులలోకి వెళ్ళిపోతారు సాయంత్రానికి కానీ యిళ్ళు చేరుకోరు. పదేళ్ళలోపు పిల్లలు మాత్రమే యిళ్ళలో వుంటారు. మరీ కదలలేని ముసలివాళ్ళు యింటిపట్టున వుంటారు. అలాంటివాళ్ళు ఆ ప్రాంతంలో యిద్దరే వున్నారు. వాళ్ళు కూడా తెలియదన్నారు.

మతి చలించినవాడిలాగ అబ్బులు అలాగ తిరుగుతూనే వున్నాడు పనిలోంచి వచ్చిన తర్వాత వాడు వొళ్ళు కడుక్కో లేదు. గంజినీళ్ళయినా కడుపులో పోసుకో లేదు వూరంతా తిరిగిన తర్వాత పొలం, పుట్రా. వెతకడం సాగించాడు. తోటలూ, దూళ్ళశాలలూ వెతికాడు బాగా చీకటి పడిపోయింది.

"జోళ్ళు లేకుండా చీకట్లో తిరుగుతు న్నావు. ఏ పామైనా కరవగలదు. ఇంటి కెళ్ళిపోరా." అని తోటకు కాపలావున్న ఒక రైతు మందలించాడు

నిరాశా నిస్పృహలతో తిరిగి వూళ్ళోకి వచ్చాడు. వాడు చూడని చోటు ఒకటే వుంది. ఈ స్థితిలో వాడు తల్లి గీచిన లక్ష్మణరేఖను దాటెయ్యడానికే నిశ్చ యించుకున్నాడు. పట్టాభి యింటికేసి బయలుదేరాడు. రాత్రి పది గంటలు దాటినా పట్టాభి యిల్లు కళకళలాడుతూ వుంది. పై అంతస్తులో ఎలక్ట్రిక్ దీపాలు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. ఇంటి ముందు కార్లూ, మోటారుసైకిళ్ళు ఆగి వున్నాయి. మేడ రెండో అంతస్తులో చాలామంది మనుషులు అటూయిటూ తిరుగుతున్నారు. ఆ యింట్లో శుభకార్య మేదో జరుగుతున్నట్టు వుంది ఆ యింటి ప్రహరీగోడల చుట్టూ తిరిగిచూశాడు. పెరటి తలుపులమీద చెయ్యివేసి చూశాడు. ఉక్కు గోడలులాగ గట్టిగా చలనం లేకుండా వున్నాయి విధిలేక తలవంచుకొని యిల్లు చేరుకున్నాడు

"ఎక్కడికి కెళ్ళిపోయావురా బాబూ? ఇంత రేత్రిదాకా ఎందుకు తిరుగుతున్నా వురా బాబూ? నువ్వేమైపోయేవో అని ఆడిసిపోయాన్రా నాయనా! రా! కొంచెం బువ్వ తిను." పాపమ్మ కళ్ళు నీళ్ళతో నిండివున్నాయి. ఆమె యింతవరకు మంచినీళ్ళు కూడా తాగలేదని తెలుసుకు న్నాడు. తను తినకపోతే తల్లి కూడా పస్తు వుండిపోతుంది విధిలేక కంచం ముందు కూర్చున్నాడు

ఆ రాత్రి వాడికి నిద్రపట్టలేదు కన్ను మూసినా తెరచినా - దీనంగా తనకేసి చూసి అరుస్తున్న మేక కనిపిస్తోంది.

తెల్లవారగానే తిరిగి మేక కోసం వెతుకుతున్నాడు. ఆడామగా అంతా పొలం పనులకు వెళ్ళిపోయారు. తల్లి కూడా పనిలోకి వెళ్ళిపోయింది కష్టాలకు అలవాటుపడ్డ ప్రాణం ఆమెది. చెట్టంత భర్త పోయినా ఆ కష్టానికి తట్టుకొంది. మేక పోయినందుకు ఆమెకు బాధ కలిగినా వెంటనే తేరుకొంది. నిత్యకృత్యాలు మానలేదు.

అబ్బులు పుట్టి పెరిగినతర్వాత వాడి వచ్చిన తొలికష్టం యిదే. వాడు మేక మీద మమకారం పెంచుకున్నాడు. ఆ మమకారమే యిప్పుడు అంతులేని వ్యధకు దారితీసింది. బాగా పొద్దెక్కిన తర్వాత - బొంగరాలు ఆడుతున్న ఒక చిన్న కుర్రాడు సమాచారం చెప్పాడు

గట్టిగా అరుస్తున్న మేకని ఒకడు ఆ పెద్దింటికి తోలుకుపోయాడని చెప్పాడు. వాడు చెప్పిన ఆనవాళ్ళన్నీ తన మేకకు సరిపోయాయి. వాడు చెప్పిన పోలికలన్నీ కోటయ్యకు సరిపోయాయి

అబ్బులు వెంటనే పెద్దింటికేసి పరి శీలించి చూశాడు. అక్కడ నరసంచారం లేదు. రాత్రి తను అక్కడ చూసింది మనుషుల్నా? దెయ్యాల్నా? అనుకున్నాడు. ఆ సమీపంలో వున్న ఒక చెట్టెక్కి చూశాడు కింద భాగంలో కూడా మను షులు లేరు తలుపులు మూసివున్నాయి చెట్టు దిగాడు గోడదూకి లోపలికి వెళ్ళి చూడడానికి నిశ్చయించుకున్నాడు. ప్రహరీ గోడ చుట్టూ తిరిగి చూస్తున్నాడు. ఒక చోట గోడకు చేర్చి పెంటకుప్ప వుంది. దానిమీది నుంచి గోడ ఎక్కడానికి సులువుగా వుంది.వాడు కుప్పమీదికి ఎక్కు తున్న సమయంలో కుప్పపైని వున్న తుక్కు దూగరాతోపాటు రెండు మేక కొమ్ములు వచ్చి వాడి కాళ్ళమిద పడ్డాయి వాటిని చూడగానే వాడి కళ్ళు బైర్లు కమ్మాయి. ఇక గోడ దూకవలసిన పని లేదు తన మేకను చంపుకు తినేశారు. వాడు ఎలా వెళ్ళాడో వాడికే తెలియదు. అక్కడికి రెండు ఫర్లాంగులు దూరంలో వున్న చెరువు దగ్గరకు వెళ్ళాడు. చెరువు గట్టుమీద ఒక చెట్టుకింద కూర్చుని మేక కొమ్ముల్ని వొడిలో పెట్టుకొని భోరున ఏడ్చాడు. జీవంతో ఎగిరిపడే ఆ కొమ్ము లకు తను ఎన్నోసార్లు బంతిపువ్వుల దండలు కట్టాడు మువ్వలు కట్టాడు. ఆ కొమ్ములలో ఎక్కడ ఏ మెలిక వుందో—ఏ మెలికలో ఏ సొగసు వుందో వాడికి బాగా తెలుసు. అలాగ ఏడుస్తూ ఎంతసేపు కూర్చున్నాడో వాడికే తెలి యదు. పొద్దు వాలిపోతున్న సమయంలో పొలాలనుంచి మనుషులు తిరుగుముఖం పట్టే సమయంలో — అబ్బులు అక్కడి నుంచి లేచి యింటిముఖం పట్టాడు.

పాపమ్మ యింట్లో అడుగుపెట్టగానే— నులకమంచంమీద పడుకొని వున్న కొడుకుని చూసింది గాబరాపడుతూ వాడి దగ్గరకెళ్ళి "ఏరా బాబూ! ఏమయ్యిందిః" అంది వాడు జరిగినదంతా తల్లికి చెప్పి మేక కొమ్ములు చూపించాడు తల్లి కూడా వాటిని గుర్తుపట్టింది గుర్తుపట్టగానే దుఃఖం ఆపుకోలేకపోయింది. పట్టాభికీ, కోటయ్యకీ తమ కుటుంబం మీద యింకా పగ చల్లారనందుకు వాళ్ళిద్దరినీ తిట్టి శాపనార్థాలు పెట్టి — ఆ తర్వాత కొడుకును వోదార్చింది.

రెండు వారాలు దాటినా ఆ దుఃఖం నుంచి అబ్బులు తేరుకోలేదు. పనిలోకి వెళ్ళడం మానేశాడు. ఇంటిలోంచి యివతలకు రాలేదు. తల్లి బలవంతంచేస్తే కొంచెం గ౦జితాగి — నులకమంచం మీద పడుకుంటున్నాడు. వాడి పరిస్థితి చూస్తే తల్లికి భయంవేసింది. తన కొడుకు తనకు దక్కకుండా పోతాడేమోనని



కొంతసేపు చలనం లేకుండా వుంటాడు. అ తర్వాత వాటిని తిరిగి సంచిలో పెట్టి భద్రంగా చూరులో దాచేసి—గంజి తాగి పనిలోకి వెళ్లిపోతూ వుంటాడు

పాపమ్మకు భర్త మరణం తర్వాత కోడలి దారుణ హత్య పిడుగులాగా తగిలింది. ఆమె నెల రోజుల వరకూ మంచం దిగలేదు. ఆ తర్వాత లేచి తిరిగినా ఆమె మునుపటి మనిషి కాలేదు.

చిన్నమ్మి హత్య జరిగిన నాటినుంచీ ఆ వూరి వాతావరణం మారిపోయింది. వయసొచ్చిన ఆడపిల్లల్ని గడప దాటనివ్వడంలేదు. ఏ ముసలమ్మనో యింటికి కాపలా పెట్టి పెద్దవాళ్లు పొలాల్లోకి వెళుతున్నారు దీపాల వేళకు పొలం నుంచి తిరిగివచ్చి తమ పిల్లల్ని మూసుకొనే వరకూ వారి మనసులలో ఆరాటం తగ్గడంలేదు. రాత్రి ఏడుగంటల తర్వాత మొగ పిల్లల్ని కూడా యిళ్లలోంచి పైకి వెళ్లనివ్వడం లేదు పాము పడగ నీడను కూర్చున్నట్లు ఆ వూరి ప్రజలు భయకంపితులై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కూర్చున్నారు.

ఆరు నెలలు గడిచిపోయాయి చిన్నమ్మి హత్య పాతబడి పోయింది. కేసూ పాతబడి పోయింది. అయినా ప్రజలలో భయం తగ్గలేదు. ఇంకా ఎక్కువయింది. ఎవరైనా ఆ వూరు వచ్చి చూస్తే అక్కడి పరిస్థితులు ఎంతో ప్రశాంతంగా కనిపిస్తున్నాయి. అవూరి ప్రజలంతా మౌనంగా ఎవరి పనులలోకి వాళ్లు వెళుతున్నారు. వారిలో సంతృప్తి

కాని అశాంతి మచ్చుకైనా కనిపించటం లేదు.

అంత ప్రశాంతంగా వున్న ఆ పల్లెలో ఒకనాటి సూర్యోదయ సమయంలో సంచలనం కలిగింది. దావానలంలా క్షణంలో ఆ వార్త వూరంతా పాకిపోయింది. పొలాల్లోకి వెళ్ళినవాళ్లు పనికూడా వదిలేసి పురకలు పరుగులు వూళ్లోకి వచ్చారు.

ఎప్పటిలాగ పాలికాపు పొలంనుంచి పాలకావిడితో వచ్చేసరికి-పెద్దింటి గేటు తెరిచిలేదు. వాడు అరిచి పెడబొబ్బలు పెట్టినా ఎవరూ వచ్చి తలుపు తియ్యలేదు. వాడు గేటుదూకి లోపలికివెళ్లి చూసేసరికి రక్తంమడుగులో తల మొండెం పడివున్నాయి. మేడమీదికి వెళ్లి చూస్తే పట్టాభి పడకగదిలో కూడా అలాంటి దృశ్యమే కనిపించింది: ఆ రెండు శవాలు తప్ప ఆ మేడలో సజీవులు కాని నిర్జీవులు కాని లేరు.

ఈ వార్త ఆ పక్కనే పట్నంలో వున్న పట్టాభి కుటుంబానికి చేరింది. జిల్లా పోలీసు యంత్రాంగం అంతా అక్కడదిగింది. పరిశోధన సాగించారు. మేడకింద వరండాలో పడుకున్న కోటయ్యనూ, మేడమీద పడకగదిలో పడుకున్న పట్టాభినీ ఎవరో కసాయి కత్తితో దారుణంగా నరికి చంపేశారు - ఆరాత్రి ఎనిమిది గంటలకు తాను వెళ్లిపోయేసరికి పట్టాభి, కోటయ్య తప్ప ఎవరూ ఆయింట్లోలేరని పనిమనిషి చెప్పింది. ఆ పడకగది అంతా శోధించిన పోలీసులకు పట్టాభి శవం పక్కని పసుపుతాడుకు కట్టిన రెండు మేక కొమ్ములు కనిపించాయి

ఆ పసుపుతాడు, మేక కొమ్ములు తామెపుడూ చూడలేదని - అవి తమ యింట్లోవి కావని - పట్టాభి కుటుంబ సభ్యులు చెప్పారు. వూళ్లోవాళ్లు కూడా వాటి గురించి తమకేమీ తెలియదని-ఎప్పుడూ చూడలేదని చెప్పారు.

పోలీసులు యింకా నిశితంగా ఆ పడకగది పరిశీలించగా - ఒక మూల చిట్లినగాజుపెంకులు, నలిగిన పూలదండ కనిపించాయి. ఆ రాత్రి ఆగదిలో ఎవరో ఆడమనిషి కూడా వున్నట్టు అనుమానం వచ్చింది. దర్యాప్తు చెయ్యగా పట్నం నుంచి అప్పుడప్పుడు ఎవరో ఆడవాళ్లు కారులో రాత్రి పదిగంటలకు వచ్చి తెల్లవారుఝామున వెళ్లిపోతు వుంటారని తెలిసింది. పట్టాభిగారి డ్రైవర్ని పట్టుకున్నారు. పట్నంలో వున్న ఆ ఆడమనిషిని కూడా ప్రశ్నించారు. ఆ రాత్రి పదిగంటలకు వచ్చి తెల్లవారు ఝాము రెండుగంటలకు వెళ్లిపోయినట్టు ఆవిడ డ్రైవర్ కూడా చెప్పారు.

తెల్లవారుఝాము మూడూ ఐదు గంటల మధ్య హత్యలు జరిగినట్టు శవ పరీక్షలో కూడా తేలింది. ఈసారి పోలీ

భయపడింది. ఇరుగూ పొరుగూ - చోటు మార్చమని సలహాయిచ్చారు.

పాపమ్మ కొడుని బలవంగా పుట్టింటికి తీసుకువెళ్ళింది. అపద నుంచి తప్పించమని అన్నను సాయంకోరింది. అంతకంటే అందమైన మరో మేకను తీసుకు వచ్చాడు. అబ్బులు దానికేసి కన్నెత్తి చూడలేదు. ఒక ఆవుదూడను యివ్వబోయాడు. అదీ వద్దన్నాడు అబ్బులు మేనమామకు అప్పుడొక ఆలోచన వచ్చింది. ఆతగాడికి దూరపు బంధువు ఒకడు అ వీధిలోనే వున్నాడు అతగాడికి ఇపుడిపుడే వయసొస్తున్న కూతు రొకతె వుంది. ఆ పిల్లని అందరూ చిన్నమ్మి అనే పిలుస్తారు. ఆ వీథికంతకీ అల్లరిపిల్ల. ఆ పిల్ల అబ్బుల్ని చూసినప్పటినుంచీ వాడిని వేళాకోళం చెయ్యసాగించింది అయినా అబ్బులు వుడకోలేదు. పైగా వాడి పెదాలమీద చిరునవ్వు కనిపించింది.

అబ్బులు తల్లి, మేనమామ కూడబలుక్కొని-వాడికి అ పిల్లనిచ్చి పెళ్ళి చెయ్యడానిక నిశ్చయించారు అబ్బులు యీసారి వద్దనలేదు సూక్ష్మంలో మోక్షంలాగ అబ్బులికి, చిన్నమ్మికీ గుళ్ళో పెళ్ళయ్యింది. ఒకానొక శుభ ముహూర్తంలో చిలకలాంటి చిన్నమ్మిని, తల్లినీ తీసుకొని వూళ్ళో అడుగు పెట్టాడు అబ్బులు.

చిన్నమ్మి తెల్లగా, ముద్దుగా కదిగిన ముత్యంలాగ వుందన్నారు, చూడ్డానికి వచ్చిన ఇరుగుపొరుగు అమ్మలక్కలు. కొత్త కోడలు అడుగుపెట్టిన తర్వాత తన యింటికి వచ్చిన కళ చూసి మురిసిపోయింది పాపమ్మ. అబ్బుల్ని చూసిన తొలిచూపులోనే చిన్నమ్మికి లోలోపల ఏదో చెప్పరాని సంతోషం కలిగింది. అది వలపు అని అమెకు తెలియదు. తన కంటికి నచ్చినవాడు, తనను మెచ్చినవాడూ తనకు భర్తగా దొరికినందుకు చిన్నమ్మి లోలోపల మురిసిపోయింది. అత్తకూ, భర్తకూ ఏలోటూ రాకుండా - అడుతూ పాడుతూ - యింటిపనులన్నీ చక్కదిద్దుతోంది. ఇద్దరూ పనులలోంచి తిరిగివచ్చే సరికి వంటచేసి స్నానాలకు వేణ్ణీళ్ళు పెట్టి వుంచేది.

మనసులు కలిసిన ఆ నూతన దంపతులిద్దరూ ఆ ఇరుకు గుడిసెలోనే ఇంద్ర భోగాలనుభవిస్తున్నారు. రెండు నెలలు గడిచిన తర్వాత కోడలు "నేను కూడా నీతో పనిలోకొస్తాను." అంది అత్తతో- అత్తగారు వద్దంది. అబ్బులు కలగచేసుకోలేదు. ఆ వ్యవహారం అత్తాకోడళ్ళిద్దరికే విడిచిపెట్టేశాడు.

చిన్నమ్మికి రోజులు గడుస్తున్నకొద్దీ ఒంటరితనం యిబ్బందిగా వుంది. వెలుగొచ్చింది మొదలు చీకటి పడేవరకూ ఆ యింటిలో తాను ఒక్కర్తే వుండాలి. దడిదాటి బయట అడుగు పెట్టొద్దని అత్తగారు చెప్పింది దడిలోపల యింటిచుట్టూ

బంతి, పీలగోరింత మొక్కలు - కూర గాయల పాదులు వేసింది వాటితో కాల క్షేపం చేస్తోంది. చీకటిపడే ముందు అత్తగారు, ఆ తర్వాత భర్త వస్తూ వుంటారు. వాళ్లు వచ్చిన దగ్గర్నుంచి తెల్లవారేవరకూ వాళ్ళ సాహచర్యంలో తన యిబ్బంది మరిచిపోతుంది

ఆరు నెలలు ఆనందంగా గడిచిపో యిన తర్వాత ఆ వూరింటి నడికుప్పమీద తిరిగి గెద్ద వాలింది. ఒకనాటి సాయం సంధ్యలో ఎప్పటిలాగ పనినుంచి తిరిగి వచ్చిన తల్లీ కొడుకులకు - యింట్లో చిన్నమ్మి కనిపించలేదు. ఈసారి కొడుకు కంటే తల్లే ఎక్కువ తల్లడిల్లిపోయింది. వూరంతా తిరిగింది. అందరూ మేం చూడలేదంటే మేం చూడలేదన్నారు.

అబ్బులు మాత్రం నిశ్చేతనుడై తల పట్టుకొని మంచంమీద పడుకున్నాడు. వూరంతా తిరిగి తిరిగి వెదికి వేసారి అలిసిపోయి యిల్లు చేరుకొంది పాపమ్మ. ఆరాత్రి తల్లీకొడుకులు మంచినీరైనా తాగలేదు మర్నాడు చిన్నమ్మి పుట్టింటికి మనిషిని పంపింది. ఆ వార్త వినగానే అబ్బులు మేనమామ, చిన్నమ్మి తల్లి దండ్రూలూ ఎక్కడి పని అక్కడ వది లేసి ఆ వూరు చేరుకున్నారు ఈ వార్త తెలియగానే ఆ చిన్న పల్లెటూరు అట్టు డికినట్టు వుండికిపోయింది ఆ వూరి చరిత్రలో ఆడపిల్లను అపహరించుకు పోవడం యిదే తొలిసారి ఆ వూరి యువకులిద్దరు అబ్బులికి నచ్చచెప్పి- వాడు రానన్నా బలవంతంగా తీసుకువెళ్లి పోలీసులకు రిపోర్టు యిచ్చి వచ్చారు. రెండో రోజున కూడా చిన్నమ్మి జాడ తెలియలేదు.

మూడో రోజున సూర్యోదయం అయ్యేసరికి ఆ వూరి చెరువులో చిన్నమ్మి శవం తేలింది. వూరు వూరంతా పిన్నలూ, పెద్దలూ చెరువు చూట్టూ మూగారు. పోలీసులు వచ్చారు. శవ పంచాయితీ జరిగింది. శవం మెడలో మంగళ సూత్రాలతో వున్న పసుపుతాడు అబ్బులు చేతిలో పెట్టారు. శవ పరీక్షలో -చిన్నమ్మిని చెరిచి గొంతునులిమి చంపినట్టు తేలింది. ఆ తర్వాత మృత దేహాన్ని బంధువులకు యిచ్చేశారు.

అంత్యక్రియలు జరిగాయి. ఆ తర్వాత జరగవలసిన కర్మకాండ అంతా జరిపి - బంధువులంతా ఎక్కడివాళ్ల క్కడికి వెళ్ళిపోయారు. తల్లీకొడుకు లిద్దరే మిగిలారు.

ఈ సంఘటన జరిగిన తర్వాత- అబ్బులులో ఎవరూ వూహించని మార్పు వచ్చింది. వాడి గుండె బండరాయిలాగ మారింది. వాడికి విచారం లేదు. ఆనందం లేదు. ఎప్పటిలాగ పనిలోకి వెళుతున్నాడు. కష్టపడి పనిచేస్తున్నాడు- ప్రతిరోజు పొద్దున్న లేవగానే చూరు లోంచి గుడ్డసంచి పైకి తీస్తాడు. మేక కొమ్ముల్ని, పసుపుతాడును చూస్తూ -

సులు చిత్తశుద్ధితో హత్య జరిగిన రోజు నుంచీ అబ్బులు అంతర్ధానం అవడం వాళ్ల అనుమానాన్ని మరింత బలపరచింది. పాపమ్మను పోలీసులు తీసుకుపోయి నానాహింసా పెట్టారు. "అడు నోరులేనోడు బాబుగారు! అలాంటి పని ఆ డెప్పుడూ సెయ్యడు. అడు యేమైపోయాడో, అణ్ణి ఎవళ్లెత్తుకుపోయారో తెలియదు బాబు" అంది. ఆ వూళ్లోవాళ్లందరూ ఆ మాటే చెప్పారు. "అడు సాదువు! అడు నోరెత్తి ఎవరినీ తిట్టడమైనా మేం ఏనాడు చూసి ఎరగం" అన్నారు.

"మరి వాడెందుకు పరారీఅయ్యాడు!" అని వాళ్లు అడగారు. "అడు పారిపోయే మనిషికాదు. అణ్ణికూడా ఎవళో చంపి శవాన్ని కనపడకుండా చేసేసి వుంటారు" అని వూరువూరంతా ఒకేమాట చెప్పింది. పోలీసు దర్యాప్తు కొనసాగుతూనేవుంది.

ఆ జంట హత్యల తర్వాత ఆ వూరికి కొత్త చైతన్యం వచ్చింది. జనం స్వేచ్ఛగా, హాయిగా, నిర్భయంగా తిరుగుతున్నారు, వయసొచ్చిన ఆడపిల్లలు కూడా లేడిపిల్లలులాగ కళకళలాడుతూ వీధులలో కనపడుతున్నారు తీరిక సమయాలలో యువకులు ఆటపాటలతో ఆనందంగా కాలం గడుపుతున్నారు.-పట్టాభి కుటుంబం ఆ వూరినుంచి శాశ్వతంగా పట్నానికి మకాం మార్చేశారు. సొంత వ్యవసాయం మానేశారు. పొలాలన్నీ కౌలుకు యిచ్చేశారు. ఆ మేడ చాలకాలం పాడుపడి వుంది. చివరకు కొందరు పెద్దల కోరిక మీద ఆస్పత్రి పెట్టడానికి ఆ మేడ యిచ్చేశారు

ఆ పల్లెలో ప్రతి యువకుడూ పాపమ్మను తన సొంత తల్లికంటే ఆదరంతో చూస్తాడు. పిన్నలూ, పెద్దలూ ఆడామగా అంతా పాపమ్మను ఎంతో గౌరవంగా చూస్తున్నారు. ఆమెకు ఏ లోటూ రానివ్వడంలేదు పాపమ్మ కూడా తన విచారం మరిచిపోయింది. జనంతో కలిసిపోయింది. వాళ్ల కష్టసుఖాలు పంచుకుంటోంది.

ఇది జరిగి యిరవై ఏళ్లయినా అబ్బులు ఇంకా బతికే వున్నాడని-వాడు నేడో రేపో తప్పకుండా వస్తాడని ఆవూరివాళ్ల నమ్మకం.